క్లుప్తంగా

భాగ్యలక్ష్మి అమ్మవారికి పూజలు



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే దంపతులు

నారాయణఖేడ్: ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మూడోసారి ఖేడ్ అసెంబ్లీ స్థానానికి బీఆర్‌ఎస్ అభ్యర్థిగా పోటీ చేసేందుకుగాను బీఫాం అందుకున్న సందర్భంగా హైదరాబాద్‌లోని భాగ్యలక్ష్మి అమ్మవారిని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి తన సతీమణి జయశ్రీరెడ్డితో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజరులు ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు.

బీఆర్‌ఎస్ శ్రేణుల సంబురాలు

సదాశివపేట(సంగారెడ్డి): సంగారెడ్డి నియోజకవర్గం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా చింతా ప్రభాకర్ సోమవారం సీఎం కేసీఆర్ చేతులమీదుగా బీఫారం అందుకున్న సందర్భంగా సదాశివపేట పట్టణంలో సోమవారం బీఆర్‌ఎస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ చింతా గోపాల్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, కౌన్సిలర్లు రవి, ప్రకాష్, విద్యాసాగర్‌రెడ్డి, సత్యంగౌడ్, శ్రీశైలం, కోఆప్షన్ మెంబర్లు ఖలీల్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న గిరిజనులు

హత్నూర (సంగారెడ్డి): మండల పరిధిలోని భీమ్లాతండాలో సేవాలాల్ భవానీమాత ఆలయ నిర్మాణానికి గిరిజనులు సోమవారం శంకుస్థాపన చేశారు. ఆలయ నిర్మాణానికి దాతలు సహకరించాలని పూజారి రమావత్ శంకర్, గిరిజనులు కోరారు. కార్యక్రమంలో గిరిజనులు, యువకులు పాల్గొన్నారు.

అ'పూర్వ'సమ్మేళనం



1997-98 బ్యాచ్ పూర్వ విద్యార్థులు

మునిపల్లి(అందోల్): మండలంలోని కంకోల్ హైస్కూల్ 1997-98 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు స్థానిక అభిషేక్ ఫంక్షన్‌హాలులో పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి తీపి గుర్తులను నెమరువేసుకొని ఆప్యాయంగా పలుకరించుకున్నారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

వైఎస్సార్‌టీపీ ఎమ్మెల్యే టికెట్‌కు దరఖాస్తు



దరఖాస్తును అందజేస్తున్న సాయినాథ్‌రెడ్డి

సంగారెడ్డి: సంగారెడ్డి నియోజకవర్గం వైఎస్సార్‌టీపీ అభ్యర్థిగా టికెట్ కోసం లక్ష్మారెడ్డిగారి సాయినాథ్‌రెడ్డి లోటస్ పాండ్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తు పత్రాన్ని ఆ పార్టీ అధికార ప్రతినిధి పిట్టా రామ్‌రెడ్డికి అందజేశారు.

అనుమతులు లేకుండా బోరుమోటార్లు

- పీసీబీ అధికారులకు ఫిర్యాదు



పరిశ్రమలో బోరుమోటారు వేస్తున్న దృశ్యం

జిన్నారం(పటాన్‌చెరు): బొంతపల్లిలోని పలు పరిశ్రమల్లో అనుమతులు లేకుండా పరిశ్రమల యాజమాన్యాలు బోర్లు వేయిస్తున్నాయని ఆరోపిస్తూ స్థానిక నాయకులు పీసీబీ, రెవెన్యూ అధికారులకు సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతులు లేకుండా బోర్లు వేయిస్తున్న యాజమాన్యాలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆశీర్వదించండి.. అండగా ఉంటా

- గ్రామాల బాటన ఎమ్మెల్యే మాణిక్‌రావు
- మరోసారి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి
- మండలంలో ఎన్నికల ప్రచారం షురూ



బ్యాండ్ వాయిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

న్యాల్‌కల్(జహీరాబాద్): రాబోయే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించి సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. న్యాల్‌కల్ మండలంలో బీఆర్‌ఎస్ ఎన్నికల ప్రచార సోమవారం హట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు జహీరాబాద్ నుంచి భారీ కాన్వాయ్‌తో రేజింతల్ గ్రామ శివారులోని సిద్దివినాయక ఆలయానికి చేరుకొని ఎన్నికల ఇన్‌చార్జి దేవీప్రసాద్, ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యుడు తన్వీర్, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నరోత్తంతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బీఆర్‌ఎస్ శ్రేణులతో కలిసి రేజింతల్, హుస్సేన్‌నగర్ తదితర గ్రామాల్లో పర్యటించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా? పథకాలు ఎలా ఉన్నాయి.. తదితర వివరాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా అనేక అభివృద్ధి పనులను చేపట్టానని తెలిపారు. మరోసారి తనను గెలిపించి సేవ చేసే అవకాశం కల్పిస్తే జహీరాబాద్ నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో మరింత అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు రవిందర్, నర్సింహారెడ్డి, గౌసోద్దీన్, పెంటారెడ్డి, భాస్కర్, బస్వరాజ్ పాటిల్, రాజ్‌కుమార్, ప్రవీణ్ కుమార్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహా



కాంగ్రెస్‌లో చేరిన కార్యకర్తలతో దామోదర రాజనర్సింహా

వట్‌పల్లి(అందోల్): రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహా ధీమా వ్యక్తం చేశారు. అందోల్ మండల పరిధిలోని కన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన బీజేపీ, బీఆర్‌ఎస్‌కు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాజీ డిప్యూటీ సీఎం మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. బీఆర్‌ఎస్‌పై అన్నివర్గాల ప్రజల్లో అసంతృప్తి ఉందని తెలిపారు. ఎంతోమంది అమరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణలో నిరాశే మిగిలిందని వాపోయారు. నీళ్లు, నిధులు, నియామకాలను మర్చిపోయిందన్నారు. బీఆర్‌ఎస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడంతో పాటు కాంగ్రెస్ ఆరు గ్యారంటీల అమలుపై విస్తృత ప్రచారం చేసి పార్టీ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లో చేరేవారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీనిచ్చారు. పార్టీ గ్రామ అధ్యక్షుడు సీహెచ్ వీరేశం, యువజన విభాగం మండల అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, మాజీ ఎంపీటీసీ బాలయ్య, నాయకులు వెంకట్‌రెడ్డి, మహిపాల్, కృష్ణ, గోవర్ధన్, మహేష్, మాణయ్య, మొగులయ్య పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు గుణపాఠం తప్పదు

- ఔరాద్ బీజేపీ ఎమ్మెల్యే ప్రభుచౌహాన్



మాట్లాడుతున్న ప్రభుచౌహాన్

జహీరాబాద్: వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని ఔరాద్ బీజేపీ ఎమ్మెల్యే ప్రభుచౌహాన్ అన్నారు. జహీరాబాద్ పట్టణంలోని బసవ మండపంలో సోమవారం ఆ పార్టీ నియోజకవర్గం ముఖ్యకార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుచౌహాన్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో సీఎం కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఎమ్మెల్యే మాణిక్‌రావు ప్రజా సమస్యలను పట్టించుకోవడంలేదని ఆరోపించారు. చెరకు రైతుల సమస్యలు పరిష్కరించకుండా ప్రభుత్వం వారిని మోసం చేస్తోందన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. సమావేశంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, జిల్లా ఇన్‌చార్జి రంగారెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ జైపాల్‌రెడ్డి, అసెంబ్లీ ప్రభారి నటరాజ్‌గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి సుధీర్‌కుమార్, సామాజిక ఉద్యమకారుడు ఢిల్లీ వసంత్, జిల్లా కార్యదర్శులు జగన్నాథ్, మహేందర్, నియోజకవర్గం ఇన్‌చార్జి జనార్ధన్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు సుదీర్ భండారి, మల్లికార్జున్‌పాటిల్ పాల్గొన్నారు.

బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం

నారాయణఖేడ్: తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని కర్ణాటక మాజీ మంత్రి, ఔరాద్ ఎమ్మెల్యే ప్రభుచౌహాన్ అన్నారు. నారాయణఖేడ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన ఆ పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రధాని మోడీ పాలనను అన్నివర్గాల వారు ఆదరిస్తున్నారన్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జయశ్రీ, రాష్ట్ర అధికార ప్రతినిధి జన్‌వాడ సంగప్ప, మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మన్ జైపాల్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మారుతిరెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ రజినీకాంత్, పార్లమెంట్ కన్వీనర్ రవికుమార్, పట్నం మాణిక్యం, ఆయా మండలాల పార్టీ బాధ్యులు పాల్గొన్నారు.

మేనిఫెస్టోకు అన్నివర్గాల మద్దతు

- ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి
- జీఎంఆర్ నవరత్నాల బ్రోచర్ ఆవిష్కరణ



మేనిఫెస్టో, జీఎంఆర్ నవరత్నాల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు: ఇటీవల సీఎం కేసీఆర్ ప్రకటించిన మేనిఫెస్టోకు అన్నివర్గాల నుంచి మద్దతు లభిస్తోందని, మేనిఫెస్టోకు అనుబంధంగా జీఎంఆర్ నవరత్నాల పేరుతో 9 అద్భుతమైన పథకాలను పటాన్ నియోజకవర్గ ప్రజలకు అందించబోతున్నట్లు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో శాసన మండలి మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే సత్యనారాయణలతో కలిసి బీఆర్‌ఎస్ మేనిఫెస్టోతో పాటు జీఎంఆర్ నవరత్నాల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మేనిఫెస్టోలో అన్నివర్గాల ప్రజల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటును అందించేవిధంగా సీఎం కేసీఆర్ రూపొందించారన్నారు. గత పదేళ్ల కాలంలో పటాన్‌చెరు నియోజకవర్గంతో రూ.9000 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. ప్రజల ఆశీర్వాదం, సీఎం కేసీఆర్, మంత్రుల కేటీఆర్, హరీష్‌రావు, నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, కార్యకర్తల సహకారంతో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పటాన్‌చెరులో మూడోసారి బీఆర్‌ఎస్ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

పటాన్‌చెరు టౌన్: అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. అమీన్‌పూర్ మండల పరిధిలోని కిష్టారెడ్డిపేట, జానకంపేట తదితర గ్రామాలకు చెందిన అసంఘటితరంగ కార్మికులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో అమీన్‌పూర్ జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు కృష్ణ, పాండు, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, వెంకటేష్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లికి తరలిన ఎన్‌ఎంఆర్ యువసేన సభ్యులు

పటాన్‌చెరు టౌన్: గుమ్మడిదల మండల పరిధిలోని కొత్తపల్లిలో «మీ కొడుకు మీ ఇంటి గుమ్మంలో» అనే నినాదంతో ఎన్‌ఎంఆర్ యువసేన వ్యవస్థాపకుడు నీలం మధు ముదిరాజ్ నిర్వహించనున్న పాదయాత్రకు పటాన్‌చెరు ఎన్‌ఎంఆర్ యువసేన సభ్యులు సోమవారం భారీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో సభ్యులు మస్కూరి సాయిరాజ్, మెట్టు కృష్ణ, మెట్టు రాజు, రమేష్, ప్రవీణ్, సాయికిరణ్, లోకేష్, నాగేంద్ర, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడిగా వెంకటేశం



వెంకటేశంకు నియామకపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

ఝరాసంగం(జహీరాబాద్): బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడిగా మండల పరిధిలోని మాచ్నూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, సీనియర్ నాయకుడు వెంకటేశం నియామకమయ్యారు. ఈ సందర్భంగా జహీరాబాద్ పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మాణిక్‌రావు చేతుల మీదుగా సోమవారం నియామకపత్రాన్ని అందుకున్నారు. అనంతరం వెంకటేశం మాట్లాడుతూ బీఆర్‌ఎస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, బెవరైజస్ మాజీ చైర్మన్ దేవిశ్రీప్రసాద్, టీఎస్ ఐడీసీ చైర్మన్ తన్వీర్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో చందనబ్రదర్స్

సినీనటి అనుపమ పరమేశ్వరన్ చేతులమీదుగా ప్రారంభం



చెందన బ్రదర్స్ షోరూంను ప్రారంభిస్తున్న సినీనటి అనుపమ పరమేశ్వరన్

సంగారెడ్డి: చందన బ్రదర్స్ షాపింగ్‌మాల్ ఇప్పుడు సంగారెడ్డి ప్రజలకు మరింత చేరువయ్యింది. తమ మొదటి మెగా షోరూమ్‌ను సంగారెడ్డిలో సినీనటి అనుపమ పరమేశ్వరన్ చేతులమీదుగా సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ మునుపెన్నడూ చూడని ఆఫర్‌లతో సరికొత్త డిజైన్‌లలో వస్త్రాలను అందిస్తామని మేనేజింగ్ డైరెక్టర్ జానా వెంకట సురేష్ తెలిపారు.

ఎమ్మెల్యే వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

- బీజేపీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌గౌడ్



మాట్లాడుతున్న శ్రీకాంత్‌గౌడ్

పటాన్‌చెరు టౌన్: రాబోయే ఎన్నికల్లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు గొడవలు చేసి లబ్ధి పొందాలని చూస్తున్నారంటూ ఇటీవల ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని బీజేపీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. పటాన్‌చెరు మండలంలోని ఇస్నాపూర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను మర్చిపోయి, ప్రజాధనాన్ని దోచుకుంటున్న మీరు బీజేపీని విమర్శించడం విచారకరమన్నారు. పటాన్‌చెరు ప్రజలకు విముక్తి కలిగించేందుకు త్వరలో 'మహిపాల్‌రెడ్డికు హటావో... పటాన్‌చెరు బచావో' అనే నినాదంతో ముందుకు సాగుతామని తెలిపారు.

బీఆర్‌ఎస్‌లో చేరికలు



రాయికోడ్: కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

రాయికోడ్(అందోల్): మండలంలోని సిరూర్ గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ సమక్షంలో సోమవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నాయకులు అశోక్, అంజన్న, మారుతి, మోహన్, రవి, మోహన్, మల్లన్న, శివరాజ్, హుస్సేన్, అశోక్ పాల్గొన్నారు.

'బీఆర్‌ఎస్‌దే గెలుపు'

సంగారెడ్డి: రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయమని ఎమ్మెల్యే క్రాంతికిరణ్, ఎంపీ బీబీపటేల్, జెడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ అన్నారు. చౌటకూరు మండల పరిధిలోని వెంకటకిష్టాపూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సోమవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. పార్టీ మండల అధ్యక్షుడు చౌకంపల్లి శివకుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీహరి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు శేఖర్, గ్రామశాఖ అధ్యక్షులు విఠల్, చంద్రయ్య, కృష్ణ, నాయకులు పల్లె నాగభూషణం పాల్గొన్నారు.

చింతా ప్రభాకర్‌ను గెలిపించాలని పాదయాత్ర



సదాశివపేట(సంగారెడ్డి): సంగారెడ్డి బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతా ప్రభాకర్ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ 22వ వార్డు కౌన్సిలర్ నేనావత్ శ్రీనివాస్ అధ్వర్యంలో సదాశివపేట పట్టణం నుంచి తుల్జాపూర్ వరకు చేపట్టనున్న పాదయాత్రను చింతా ప్రభాకర్ సోమవారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ నేనావత్ శ్రీనివాస్ మాట్లాడుతూ రోజుకు 40 నుంచి 50 కిలోమీటర్ల వరకు పాదయాత్ర చేపట్టి శనివారం రాత్రి తుల్జాపూర్ చేరుకుంటామన్నారు. పాదయాత్ర చేపట్టిన వారిలో నవీన్, గణేష్, వినోద్, నాగేష్, తిరుపతి, విజయ్, ఆనందం, సంతోష్ ఉన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, కౌన్సిలర్లు ఇంద్రమోహన్‌గౌడ్, విద్యాసాగర్‌రెడ్డి, సాతాని శ్రీశైలం, చౌదరి ప్రకాష్, కోఆప్షన్ మెంబర్ కోడూరి అంజయ్య, నాయకులు పిల్లిగుండ్ల వీరేశం, షమీ తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌తోనే అభివృద్ధి'



మాట్లాడుతున్న చంద్రశేఖర్

జహీరాబాద్: కాంగ్రెస్‌తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చంద్రశేఖర్ అన్నారు. పట్టణంలోని ఐడీఎస్ఎంటీ కాలనీలో నిర్వహించిన సమావేశంలో జహీరాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ మురళీకృష్ణాగౌడ్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో నుంచి మద్దతు పెరుగుతోందన్నారు. బీఆర్‌ఎస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు, కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్లమెంట్ ఇన్‌చార్జి ఉజ్వల్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర భజన పోటీలు ప్రారంభం



జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభిస్తున్న జడ్జి అనూష

జహీరాబాద్ టౌన్: పట్టణంలోని భవానీ మందిరంలో అంతర్రాష్ట్ర భజన పోటీలను జహీరాబాద్ జూనియర్ సివిల్ జడ్జి అనూష సోమవారం ఘనంగా ప్రారంభించారు. దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని భవానీ మందిరంలో ఈ నెల 21 వరకు అంతరాష్ట్ర భజన పోటీలు కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పోటీల్లో తెలంగాణ, కర్నాటక, మహారాష్ట్రాల నుంచి భజన మండళ్లు పాల్గొంటాయని, వచ్చే నెల ఒకటి నుంచి ఏడు వరకు బహుమతులను ప్రదానం చేస్తామన్నారు. నిర్వాహకులు శివకుమార్ పాటిల్, నాయరవికిరణ్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

'రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం'

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పటాన్‌చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని ఆ పార్టీ రాష్ట్ర కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి నవీన్ ధీమా వ్యక్తం చేశారు. రామచంద్రాపురం పట్టణంలో జిల్లా కాంగ్రెస్ సోషల్ మీడియా ఇన్‌చార్జి శ్రీకాంత్ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుతం పూర్తిగా విఫలమైందన్నారు. బీఆర్‌ఎస్ అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాని సూచించారు. కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారెంటీ కార్డ్స్ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామ్‌రావు, నాయకులు హబీబ్, వజిత్ పాల్గొన్నారు.

గాయత్రీదేవిగా అమ్మవారు

జిల్లావ్యాప్తంగా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. భద్రకాళీ అమ్మవారు సోమవారం గాయత్రిదేవిగా దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మునిపల్లి మండలంలోని ఖమ్మంపల్లి భవానీమాత ఆలయంలో జెడ్పీటీసీ మినాక్షి ప్రత్యేక పూజలు నిర్వహించారు.


– సంగారెడ్డి న్యూస్‌డెస్క్



మునిపల్లి: ఖమ్మంపల్లి గ్రామంలో గాయత్రిదేవిగా అమ్మవారి దర్శనం



జిన్నారం: గాయత్రిదేవిగా అమ్మవారు



ఝరాసంగం: గాయత్రిదేవిగా దర్శనం



నారాయణఖేడ్: గాయత్రి అవతారంలో అమ్మవారు

అన్నదానం

వట్‌పల్లి(అందోల్): జోగిపేట పట్టణంలోని పబ్బతి హనుమాన్ మందిరం వద్ద స్నేహ అండ్ సిరి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత మండపం వద్ద నిర్వాహకులు సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అమ్మవారు గాయత్రిదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. కమిటీ సభ్యులు పులుగు గోపాలరావు, సతీష్, రాజాగౌడ్, రాజు పాల్గొన్నారు.